భూములు ఆగమైతయ్

- పట్వారీల వ్యవస్థ తెస్తామంటూ ప్రచారం
- మళ్లా భూ పంచాయితీలే అంటూ రైతుల నిట్టూర్పు
- హస్తం పార్టీ నేతలకు ఎవుసం తెలుసా అంటూ కర్నకుల్లో పెల్లుబికిన ఆగ్రహం

పైసా ఖర్చు లేకుండా పట్టా వచ్చింది..

ధరణి వచ్చినంక భూములన్నీ భద్రంగా ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకునే లా మంచిగ చేసిండ్రు. భూమి అమ్మాలన్నా.. కొనాలన్నా.. పైసా ఖర్చు లేకుండా పట్టా బుక్కు వస్తుంది. మీసేవల పోయి ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుంటే మరుసటి రోజున తాసీల్దార్ ఆఫీసుల నా పేరున భూమి రిజిస్ట్రేషన్ అయ్యింది. ఎవ్వరికీ ఒక్క పైసా కూడా లంచమియ్యలేదు. ఇంటికే పట్టాదారు పాసు పుస్తకం పోస్టుల వచ్చింది. గతంలో ఇట్లా పట్టా చేసుకోవాలంటే ఎన్ని పైసలు ఖర్చయి తుండేనో.. పైసలు ఖర్చు చేసినా నెలలు నెలలు ఆఫీసు సుట్టూ తిరిగిటోళ్లం. ఇప్పుడా పని లేకుండాపోయింది. లంచం కూడా ఇచ్చే పని లేదు. రైతులందరూ సంతోషంగా ఉన్నారు. భూమి కొన్న వెంటనే గంతకాడి నక్కలెక్క దళారులకు సంబంధం లేకుండా మన పేరుమీదకు భూమి మారిపోతుంది. గతంలో వీ ఆర్వోలు చెప్పిందే వేదంగా ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ధరణి వచ్చినంక భూములకు రక్షణ పెరిగింది. భూ సమస్యలకు మంచి పరిష్కారం మాపిం డ్రు. పటేల్, పట్వారి వ్యవస్థను తీసేసి రైతులందరి కోసం ధరణిని తీసుకొచ్చి సీఎం కేసీఆర్ సారు మంచి పని చేసిండు. ఉన్నది ఉన్నట్లు, లేనిది లేనట్ల అర్జీ పెట్టుకున్న వెంటనే పనులు జరిగిపోతున్న ధరణిని తీసేస్తామని కాంగ్రెస్సోళ్లు అనడం సరికా దు. ఎన్నో ఏండ్లుగా పంచాయితీ ఉన్న భూములు కూడా ధరణి తోటి పరిష్కారమై తున్నాయి. రైతుల మధ్య భూ పంచాయితీలు పె ట్టేందుకే కాంగ్రెస్ నాయ కులు ఇట్లాంటి పనులు చేస్తున్నారు. రైతులు మంచిగ ఉండే ఓర్వలేక నే వచ్చే రైతుబంధు ధనుఆపేయాలని, 24గం టల కరెంట్‌ను తీసేసి 3 గంటలే ఇవ్వాలనే మాట లు మాట్లాడుతున్నాయి. వాల్ల మాటలు పట్టించుకుంటే తినే అన్నంలో మన్ను పోసుకున్నట్టే అవుతుంది. రైతులు అన్నీ తెలుసుకొని ఎవరు వస్తే మనం బాగుంటామో ఆలోచించి ఓటియ్యాలి. లేకపోతే మళ్లీ పాతరోజులే వచ్చి దళారుల రాజ్యం ఏర్పడ్డది. అప్పుడు నెత్తినోరు కొట్టుకున్నా ఐదేండ్లు కష్టాలు పడాల్సిందే. ఈసారి కూడా కేసీఆర్ సర్కారే రావాలి.

- కేశవులు, ఆరెపల్లి, ఆత్మకూరు

రైతు పరిస్థితి ఆగమైతది

కేసీఆర్ మనకు ధరణి తెచ్చి రైతులను ఆగం కాకుండా చూసిన నాయకుడు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామంటున్నాడు. ధరణి పోతే రైతుకు కష్టాలు తప్పవు. గతంలో మాదిరిగానే వీఆర్‌వో వ్యవస్థతో విసిగిపోయిన రైతులు గోసపడుతారు. గ్రామాల్లోని చదువురాని రైతుల విలువైన భూములను తారుమారు చేసి రైతులను ఆగం చేస్తారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే మన విలువైన భూములను కాపాడేందుకు ధరణితో మన భూములకు భద్రత కల్పించారు. ఇంత మంచి సేవ చేసిన నాయకుడికి అండగా ఉండి కారు గుర్తుకు ఓటువేసి మన నాయకుడిని గెలిపించుకుం టాం. కాంగ్రెస్ పాలన అంటేనే భయం వేస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చిన్న, సన్నకారు రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతారు. ఓటువేసేట ప్పుడు జాగ్రత్తగా ఉండి ఆలోచించి కారుగుర్తుకు ఓటు వేయాలి

-శేషయ్య,సర్పంచ్ అల్లమాయపల్లి, భీల్లా ఘనపురం మండలం

వీఆర్‌వోలతో చాలా ఇబ్బందులు పడ్డాం

ధరణి పోర్టర్ వల్ల లాభమే కానీ నష్టంలేదు. ధరణిలో లోటుపాట్లు ఉన్నాయని.. అధికారంలోకి వస్తే ఆ వ్యవస్థను రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సరికాదు. ధరణి గురించి మాట్లాడే ముందు రైతుల సమస్యలపై అవగాహన ఉండాలి. ధరణి వల్ల రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలకు అన్నదాతలకు అందుకున్నాయి. అంతేకాకుండా వారసత్వంగా వచ్చిన భూమిని వారి కుటుంబ సభ్యుల పేర రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే వీఆర్‌వో నుంచి మొదలు తాసీల్దార్ వరకు అందరికీ ముడుపులు ఇచ్చుకునే పరిస్థితి ఉండేది. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ వల్ల మాలాంటి రైతుల సమస్యలు తీరాయని చెప్పుకోవచ్చు. రైతులకు మేలు చేసే వారిని ప్రజలు గుర్తించుకుంటారు. ధరణి జోలికొస్తే రైతులు కాంగ్రెస్ నాయకులను తరమికొడతారు. గతంలో పడ్డ తిప్పలు, కష్టాలు ఇప్పటికీ మరిచిపోలేదు. అప్పట్లో వీఆర్‌వోలతో చాలా ఇబ్బందులు పడ్డాం. రైతుల నోట్లో మట్టికొట్టేందుకే కాంగ్రెస్ కుటిల బుద్ధి చూపిస్తోంది.

- హనుమంతరెడ్డి, రైతు,కేతేపల్లి, పానగల్ మండలం

లంచగొండి వ్యవస్థ పేట్రేగిపోయేది

కాంగ్రెస్ పార్టీ ధరణి తీసివేయడాని కి కుట్ర పన్నుతుందని, ధరణి పోర్టల్ ను తీసివేస్తే ఉన్న భూములను కోల్పో తాం. ధరణి పోర్టల్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, దీనిని తీసివేస్తే భూములను కోల్పోవడమే కాకుండా గ్రామాల్లో గ్రామాలు విడిచి ఇతర ప్రాం తాలకు వలసలకు వెళ్లాం. ఇలాంటి చర్యలకు పాల్పడటం వారికి తగదు. ధరణి పోర్టల్ ద్వారా తమ భూములు రక్షించుకోవడమే కాకుం డా రైతుబంధు కూడా పడుతుంది. గతంలో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే వాళ్లం. అధికారుల వేధింపులు , లంచగొండి వ్యవస్థ పెట్రేగిపోయేది. తమ ఖాతాలో భూములను రికార్డుల్లో నమోదు చేయడానికి అధికారులు నెలల తరబడి తిరిగేవారం. ఒకరితో భూమి కొనుగోలు చేసిన వెంటనే అర్ధగంట లో మ్యుటేషన్ జరిగి తమ ఖాతాలోకి భూమి మారిపోతుంది. ఇలాంటి వ్యవస్థను తీసివేయాలనుకోవడం మూర్ఖత్వం. పట్వారి వ్యవస్థ పోయి ప్రశాంతంగా ఉన్న గ్రామాలను అలజడి సృష్టించేందుకు పన్నాగం పన్నుతున్నారు. దీనిని ఏ రైతు సహించేది లేదు.

-జన్నారం రాజు, కొత్తకోట

పండుగలా వ్యవసాయం చేసుకుంటున్నాం

తెలంగాణ రాక ముందు వ్యవసాయం ఎట్లుండే వచ్చిన తర్వాత ఎట్లుందో కాంగ్రెస్ నాయకులకు కన్పిస్తలే. కాంగ్రెస్ హయాంలో పొలాల వద్ద కరెంట్ ఉండే వార్త, తెలంగాణ ప్రభుత్వంలో కరెంట్ పోతే వార్త ఇది వాస్తవం. మేము ముగ్గురం అన్న ద మ్ములం మాకు ఐదుఎకరాల పొలం ఉంది. సంవత్సరానికి ఒకరం వ్యవసాయం చేసుకోవాలి. కిలోమీటర్ దూరంలో ఉన్న వాగుకు మోటార్లు వేసుకొని పొలాని కి నీళ్లు పారబెట్టుకునే వాళ్లం. అప్పట్లో సరైన కరెంట్ లేక పొలానికి సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని వ్యవసాయం మానేసి హమాలీ పనికి పోయేవాన్ని. మా తమ్ముళ్లిద్దరు ఇతర పనులు చేసుకునే వాళ్లు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24గంటల కరెంట్, పుష్కులమైన సాగునీరు ఉండడంతో వ్యవసాయం దండగా అన్నచోటే పండుగలా చేసుకుంటున్నాం. ఇప్పుడు వచ్చి మళ్లా ఒకడు మూడు గంటల కరెంట్ ఇస్తం అంటే ఇంకొడు వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటున్నరు. గిసంటోళ్లను రాష్ట్రం నుంచే కాదు దేశం నుంచే తరిమికొట్టాలి అప్పుడే వారికి బుద్ధి వస్తది.

-దేశి వెంకటేశ్ యాదవ్, రైతు, మదనాపురం

సాగుపై అవగాహన లేకనే మాటలు

10 హెచ్‌పీ మోటార్లతో వ్యవసాయం చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనడం విడ్డూరంగా ఉంది. వ్యవసాయంపై అవగాహన ఉన్నోళ్లు ఎవరైనా ఈ మాటలు అనరు. ఎందుకంటే ఎంత పొలం ఉన్నా ప్రస్తుతం మూడు, ఐదు హెచ్‌పీ మోటార్లే వాడుతున్నారు. పది హెచ్‌పీ మోటారు పెట్టడం ఒక ఎత్తు అయితే, దాని నుంచి నీళ్లు తోడటం మరో ఎత్తు. పది హెచ్‌పీ మోటార్లను అమర్చాలంటే రైతులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఇప్పుడున్న పాత మోటరు తీసేసే కొత్త మోటరు కొనాలి. పైపు లైను మొత్తం తొలగించి కొత్త లైను వేసుకోవాలి. ఆ రైతు బోరు కూడా పది హెచ్‌పీ మోటారుకు తగ్గట్టు నీళ్లు సమృద్ధిగా ఉండాలి. అసలు 24గంటలపాటు కరెంట్ ఇవ్వలేకే ఈ మాటలు అంటున్నట్లుంది. మూడు గంటలపాటు కరెంట్ ఇస్తే చాలు అనడం సమంజసం కాదు. ఎండు కంటే మూడు గంటల కరెంట్ ఒక మడిని కూడా తడసులేదు. అది కూడా ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెలియదు. 24 గంటలపాటు అయితే రైతు తన ఇష్టమున్న సమయంలో పోయి పొలానికి నీళ్లు పెట్టుకుంటడు. మూడు గంటల కరెంట్ చాలు అంటున్న కాంగ్రెస్ పరిస్థితి ఇప్పుడే ఇట్ల ఉంటే..ఒక వేళ అధికారంలోకి వస్తే ఎట్ల ఉంటదో అర్థమైపోతుంది. అందుకే ఆ పార్టీని ఎవరూ నమ్మడం లేదు.

-గోవర్ధన్‌రెడ్డి, రైతు, పెబ్బేరు

పాలాల వద్ద పడిగాపులు కాసేటోళ్లు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు సాగునీరు లేక ఇబ్బందులు పడ్డాం. వలసలు వెళ్లి జీవనం సాగించే వాళ్లం. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులు, నూతన ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీటిని పుష్కులంగా అందించడంతో నేడు రైతన్నలు సంతోషంగా సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నారు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్‌తోపాటు రైతుబంధు, రైతుబీమా, సబ్సిడీ పనిముట్లు తదితర వాటిని అందించి రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునిస్తున్నాడు. అలాంటిది కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు 3గంటల కరెంట్ సరిపోతుందంటే తిరిగి పాత రోజుల్లోకి వెళ్లి ఉరి పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మూడు గంటల కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రాత్రి, పగలు నిద్ర, తిండి లేక పొలాల వద్దనే కుటుంబాన్ని విడిచిపెట్టి కాలం గడిపాం. అలాంటి పరిస్థితి నుంచి సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్‌ను ఇవ్వడంతో వీలున్న సమయంలో పొలానికి వెళ్లి నీరు పారబెట్టుకుంటున్నాం. రైతుల బాగోగులు తెలిసిన సీఎం కేసీఆర్ సార్ మళ్లీ సీఎం కావాలి. రాష్ట్రం, ప్రజలు అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ సార్‌తోనే సాధ్యం. ప్రతిపక్షాల పార్టీల జిమ్మిక్కులు చెల్లవు.

-భాగ్యవీరెడ్డి రైతు, పెద్దదగడ

దగాకోరుల రాజ్యం వస్తది

ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

ధరణి లేకుంటే దగా కోరుల రాజ్యం వస్తది. ధరణితో రావడంతో రైతులకు పారదర్శకత పెరిగి, డిజిటల్ రికార్డుల ను తీసుకురావడంలో రై తులకు మేలు జరుగు తుంది. భూములు పూ ర్తి భద్రతతోపాటు వివ రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. గ్రామాల్లో మోసం చేసే దళారి, నాయకులకు కాలం చెల్లింది. ధరణి వల్ల గ్రామాల్లో భూతగాదాలు లేకుండా రైతులు ప్రశాంతంగా ఉంటున్నారు. భూసమస్యల కు శాశ్వత పరిష్కారం రైతులకు దొరికింది. ధరణి పోర్టల్‌తో మాకు ప్రభుత్వం పూ ర్తి నమ్మకం ఏర్పడింది. రెవెన్యూ కార్యాలయంలో దళా రులు కనబడుటలేదు. సామాన్యులకు కూడా ధరణిలోనే తమ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజు తమ భూమి ఆన్‌లైన్‌లోకి ఎక్కిందని సెల్‌ఫోన్‌కు సమాచా రం కూడా వస్తుంది. గతంలో మాకు తెలవకుండనే మా భూ ములు లాక్కున్నవారు, ధరణితో మేము వెళ్లి వెలిముద్రవేస్తేనే కాదా మాభూమిలాక్కున్నేది, మా భూ ములకు భద్రత కలిగించిన నాయకుడు కేసీఆర్. కాంగ్రెస్ పార్టీ మళ్లీ వస్తే పటేల్, పట్వారీ వ్యవస్థ, లంచాలు, దళారులు మళ్లీ పుడతారు. అలాంటి వారిని పోలిమేరలు దాటించాలి. మా బాగోగులు చూసేది కేసీఆర్ ఒక్కడే. రైతుల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు కేసీఆర్‌ఉదుగులే అడుగువేసి ముందుకు సాగుదాం. కారు గుర్తుకు ఓటువేదాం.

-బాలీశ్వర్‌రెడ్డి, సోలీపూర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్,భీల్లాఘణపురం మండలం



పెద్ద మోటార్లతో రైతులకు ఆర్థిక భారం

10 హెచ్‌పీ మోటరు కొనాలంటే మోటారు, పంపు సెట్లు, పైపులు, వైర్లు, స్టార్టర్లు, మెకానిక్, కూలీల ఖర్చులు కలిపి లక్షకు పైగాక డబ్బులు అవస రం అవుతాయి. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే అన్నదాతలపై ఆర్థికభారం పడుతుంది. పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతులు ఇబ్బందులు పడతరు. కాంగ్రెస్ వస్తే తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24గంటలు ఉచిత కరెంట్ పోయి మూడు గంటల కరెంట్ వస్తుంది. దీనివల్ల రైతులు రాత్రింబవళ్లు మోటార్ల వద్ద పడిగాపులు కాసి నీళ్లు పారవేట్టే పరిస్థితి వస్తది. రైతులు పుష్కులంగా సమృద్ధిగా పంటలు పండించుకోవాలంటే వ్యవసాయానికి సరిపడా మూడు లేదా ఐదు హెచ్‌పీ మోటర్లను వాడాలి. 24గంటల ఉచిత కరెంట్ వల్ల రైతులు ఇప్పుడిప్పుడే వ్యవసాయ అభివృద్ధి చేసుకుంటున్నారు. మళ్లీ మూడు గంటల కరెంట్ వస్తే వ్యవసాయం కుంటుపడుతుంది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత 24గంటల కరెంట్‌తో రైతులు ఏడాది పొడవునా రెండు పంటలు పండించుకొని సంతోషంగా గడుపుదుతున్నారు. రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నా కాంగ్రెస్కళకి ఓట్లు అడిగే హక్కు లేదు. రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అన్నదాతలు అండగా ఉంటారు.

- రామకృష్ణ, శేరుపల్లి , శ్రీరంగాపురం మండలం

పట్వారీ వ్యవస్థతో ఆగం

పట్వారీ వ్యవస్థలో రైతుల కష్టం చేసుకునే సమ యం కన్నా ఎక్కువ తమ తాతల తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములను కాపాడుకునేం దకు గడిపేవారు. పైరవీకారులు, లంచగొండి అధి కారులు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లుగా రికార్డులను మార్చి తమ పేర్ల మీద ఉన్న భూములు సు ఎవరి పేరు మీదకు మార్చి రాస్తారోనని నిత్యం భయపడుతూ ఉండేవారు. భూములను కాపాడు కోవడం కోసం ఏదైన పని పడితే తాసీల్దార్ కార్యాల యాలు, అధికారుల దయ కోసం పడికాపులు కాయడమే సరిపోయేది. దీంతో వ్యవసాయం విడిచిపెట్టి పోయిన రైతుల సంఖ్య వేలలో ఉన్నారు. ఎప్పుడైతే తెలంగాణ రాష్ట్రం వచ్చిందో సీఎంగా కేసీఆర్ వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ తీసుకొచ్చాక ఒకసారి తమ భూములకు సంబంధిచిన డిజటల్ పాసుపుస్తకాలు వచ్చాయో ఇంక అధికారుల చుట్టూ తిరిగే పని లేకుండా పోయింది. రైతుబంధు అయిన సరే, రైతుబీమా అయిన సరే ప్రభుత్వం చెప్పిన టైంకు ఎవరితో సంబంధం లేకుండా డబ్బులు రైతుల అకౌంట్లో జమ అవుతాయి. అదే కాం గ్రెస్ పా్టీ చెప్పినట్లుగా పట్వారీల పాలన వచ్చిందనుకో రైతులకు ఇప్పుడు ఉన్న నమ్మకం ఉండకపోగా, వాళ్ల ముందు రైతులు చేతులు కట్టుకొని నిలబడాలి.

-ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రైతు, పాంరెడ్డిపల్లి , అమరచింత మండలం

రైతులు ప్రశాంతంగా జీవిస్తున్నారు

ధరణి పోర్టల్ రైతులకు ఎంతో మేలుగా ఉంది. గత కాంగ్రెస్ పాలనలో పట్టాదారుడు లేకున్నా ఆ పొలాన్ని దొడ్డిదారున ఇంకో రైతుకు రిజిస్ట్రేషన్ జరిగేది. దీంతో రైతులు ఆగమయ్యేవారు. కాని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో పొలం రిజిస్ట్రేషన్ కావాలంటే సంబంధిత రైతు వచ్చి వేలిముద్ర పెడితేనే గానీ ఇంకొకరికి రిజిస్ట్రేషన్ కాదు. దీని వల్ల దొంగ రిజిస్ట్రేషన్లు కావు. నాకు తెలియకుండా నా పొలం ఎక్కడికి వెళ్లదన్న ధైర్యంతో రైతులు భయపడకుండా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే 2 నెలలో సమయం పడుతుండే ఇప్పుడు స్లాట్ బుక్ చేసుకొని మరుసటి రోజే గంటలో రిజిస్ట్రేషన్లు కావడం ఎంతో సంతోషంగా ఉంది. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఈ-పాసు అందజేయడం, వారం, పది రోజుల్లో నేరుగా ఇంటికే పట్టాదారు పాసుబుక్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఎంతో విలువైన భూములు దొడ్డి దారిన రిజిస్ట్రేషన్ కాకుండా ధరణి పోర్టలను ప్రవేశపెట్టిన తెలంగాణ సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణి ఎతివేస్తానని అనడం ఎంతో దుర్మార్గం. అందుకే ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నాను. ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి కారు గుర్తుకే నా ఓటు.

-మద్దులేటి, రైతు, చిన్నమారూర్, చిన్నంబావి

మూడుగంటలిస్తే మునుగుడే..

- రైతు బాగుపడుతుంటే కాంగ్రెస్‌కు కండ్లమంట
- రేవంత్ నోట మూడు గంటల కరెంట్ మాట
- 10 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయని అబద్ధాలు
- వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించేలా హస్తం యత్నం
- ఓటుతో బుద్ధి చెబుతామంటున్న కర్నకులు

రైతు మెడల్లో ఉరితాడే..

వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ ఇస్తే రైతుల మెడల్లో ఉరితాళ్లే మిగులుతాయి. గత 50ఏండ్ల కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలు, ఆత్మహత్యలు పెరిగాయి. వారి మొసలి కన్నీరు ప్రతాంగానికి తెలుసు. ఏనాడు కూడా రైతు కడుపు నింపాలనే ఉద్దేశం లేదు కానీ, ఇప్పుడు మాయమాటలు చెబుతున్నారు. కేసీఆర్ 24గంటల విద్యుత్ ఇచ్చి వ్యవసాయ రంగానికి ప్రోత్సహించారు. 24గంటల విద్యుత్‌తో పంటలు పుష్కులంగా పండుతున్నాయి. సాగు మీన్లేర కూడా ముడింతలు రెట్టింపు అయ్యింది. రైతు వారి ఆకలిని తీర్చుకోవడమే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి జీవనోపాధిగా తెలంగాణ రాష్ట్రం అడ్డాగా మారింది. ధాన్యం రాశులు కల్లలో కాకుండా రోడ్లపై కూడా పోసుకుంటున్నారు. మనం పండించిన పంట ఇతర రాష్ట్రాకు ఎగుమతి అయితుంటే దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ మూడుగంటల విద్యుత్ ఇస్తామని చెబుతుంది. మూడు గంటల విద్యుత్ ఇస్తే పెట్టుబడులు పోయి ఉన్న అప్పులను ఆమ్ముకొని అప్పులే మిగులుతాయి. కాంగ్రెస్సోళ్ల మాయమాటలు నమ్మితే రైతన్న ఆగమైతరు. ఇన్ని చూసిన కాంగ్రెసోని నమ్మే పరిస్థితి లేదు.

-నూరిరెడ్డి సంజీవరెడ్డి, రైతు, చర్లపల్లి, కొత్తకోట మండలం

మ్యాగీ చేసుకున్నంత ఈజీ కాదు ఎవుసం

60 ఏండ్ల సంది రైతుల గురించి ఎవరు మాట్లాడలే, పట్టించుకున్నోలు కూడా లేరు. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సారు రైతుల గురించి ఆలోచించి రైతురాజ్యం తీసుకరావాలనే ఉద్దేశంతో ఎన్నో పథకాలు తీసుకొచ్చిండు. రైతుల కష్టాలను తెలిసినాయన కాబట్టే రైతుల గోస పడకూడదని ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, సబ్సిడీ ఎరువులు ఇస్తున్నడు. ఇయ్యాల కేసీఆర్ సారు ఇచ్చేసరికి అన్ని పార్టీలకు రైతులు గుర్తుకొచ్చిండ్రు. అంత చేసిటోళ్లు ఇన్నాళ్లు వాలే ఉండ్రి కదా ఎందుకు చేయలేదు? ఇప్పుడు చేసేటోళ్లని చేయనియ్యకుండా కిరికిరిలు పెట్టడం కరెక్టుకాదు. ఎలచ్చన్ వచ్చేటాలకి ఎక్కడలేని ప్రేమంతా రైతులమీదనే కురిపిస్తుండ్రు. అయినా నాకు తెల్వక అడుగుతున్నా.. ఎవుసం చేయడమంటే ఇంట్ల మ్యాగి చేసుకున్నంత ఈజీ అనుకున్నారా కాంగ్రెస్సోళ్లు. ఓం.. భూం.. మంతర్ అనే సరికి పంటలు పండుతయా..! ఊర్లలకొచ్చి ఆర్నెళ్లు కాపురముండి ఎకరం భూమిల వరిపంట పండిస్తే తెలుస్తది, పంట పండించాలంటే ఎంత కష్టపడాలన్నది. ఊరికనే విత్తనాలు భూమిల సల్లతే టైమ్‌కు పంటరాదు. ఆరుగాళ్లం కష్టపడి పగలనకా రాత్రనక, ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ విత్తనాలు వేసిన నుంచి కాపాడుకుంటూ.. సంటి పిల్లలను చూసుకున్నట్ల టైమ్‌కు ఏం ఎం కావాలో అవి ఇచ్చుకుంట, పురుగు, తెగుళ్లు పట్టకుండా అహర్నిశలు కష్టపడి ఎన్నో తిప్పలు పడితేనే పంట చేతికొస్తది. అస్సొంటిది 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోండి, 3 గంటల కరెంట్ సరిపోతది, రైతుబంధు ఊరికె వేస్ట్‌గా ఇస్తున్నారంటూ కాంగ్రెస్సోళ్లు అనడం సరికాదు. నిజంగా రైతుల కష్టాలు తెల్సినోళ్లు ఇలా అనరు. 3 గంటల కరెంట్‌తోటి ఎన్ని మడులు తడుస్తాయి... 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే కరెంట్ ఎంతకాల్తది..? పాత బోర్లు తీసేసి కొత్తబోర్లు వేసుకోవాలా..? అస్సలు బోర్లల్ల నీళ్లు ఉంటాయా.. పైపులు ఎక్కడెక్కడ పగిలిపోతాయో.. కరెంట్ వైర్లు కాలిపోవా.. ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్‌ను ఆపుతాయా.. ఊరికే అంటే సరిపోదు. రైతులు బాగుపడడం కాంగ్రెస్ వాళ్లకు ఇష్టంలేకనే గివన్నీ చేస్తుండ్రు. కేసీఆర్ సారు ఎన్నో రకాలుగా ఆలోచించే రైతుల కోసం ఇన్ని పథకాలు పెట్టిండు. రైతులు బాగుపడాలంటే మళ్లీ బీఆర్ఎస్ సర్కారే రావాలి.

- ఎనుముల రాధమ్మతిప్పారెడ్డి, మహిళా రైతు, ఆత్మకూరు

మూడు గంటల కరెంటోనికి ఓటు అడిగే హక్కు లేదు

గత ప్రభుత్వాల నిర్వాహకం వల్ల రైతులు కరెంట్ కష్టాలతో అత్మహత్యలు చేసుకున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పొలాల్లోనే నీరు పెట్టేందుకు అక్కడే పడిగాపులు కాసేటోళ్లు. పెండ్లాం, పిల్లలు, కొండ, పాడి పశువులు అన్ని వదలి పొలాల వద్దనే జీవనం ఉండేది. కొంత మంది రైతులు పాము కాటుకు గురై కూడా చనిపోయారు. కేసీఆర్ పుణ్యమని 24గంటల కరెంట్ ఇస్తుంటే, కాంగ్రెస్ అధ్యక్షుడు రైతులకు వ్యతిరేకంగా అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నాడు. దీనిని తెలంగాణ రైతాంగం మొత్తం ఖండిస్తున్నది. మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎండటం ఖాయం, రైతులు చావడం ఖాయం. అందుకని కాంగ్రెస్సోళ్లకు ఓటు అడిగే హక్కులేదు. మన అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు ఓటు వేసి బీఆర్ఎస్ అండగా నిలు ద్దాం. కాంగ్రెసోళ్లు రైతులను మోసం చేయడానికి గ్రా మాలకు ఓటు కోసం వస్తు న్నారు. వారికి ఓటు తోనే బుద్ధిచెప్పాలి. తెలంగాణలో 24 గంటల కరెంట్‌తోనే రైతులకు మేలు జరుగుతుంది. రైతులను రాజును చేయాలన్న కేసీఆర్‌కే మాఓటు.

-హరిజన్ వెంకటయ్య, రైతు, మామిడిమాడ, భీల్లాఘణపురం